క్లుప్తంగా

కొత్తూరు సెబ్ ఎస్ఐగా శ్రావణి



కొత్తూరు: కొత్తూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట బ్యూరో (సెబ్) పోలీస్ స్టేషన్ ఎస్ఐగా శ్రావణి నియామకమయ్యారు. ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా అనకాపల్లి నుంచి శ్రావణి కొత్తూరుకు వచ్చినట్లు స్థానిక సిబ్బంది శుక్రవారం తెలిపారు. ఇంతవరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన ప్రభాకరరావు అరకు బదిలీ అయ్యారు.

ఆక్రమణలపై కోర్టును ఆశ్రయిస్తాం



లక్ష్మీనరసింహస్వామి ఆలయం

జలుమూరు: చిన్నదూగాం పంచాయతీ పరిధి తిలారు జంక్షన్‌లో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆక్రమణలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని గరీబ్ గౌడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ఎండోమెంట్ శాఖ తీసుకున్న చర్యలు ఏమిటని ప్రశ్నించారు. మా ఊరు–మా గుడిలో భాగంగా 2021లో ఆలయాన్ని సంస్థ తరఫున అభివృద్ధి చేస్తామని దేవాదాయ శాఖకు వినతిపత్రం అందించామన్నారు. సర్వే నంబర్లు 73, 76లో ఆలయ భూములు ఆక్రమణలకు గురవుతున్నా దేవాదాయశాఖ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆలయానికి సంబంధించిన బంగారం, వెండి అభరణాలు, దాతలు ఇచ్చిన విరాళాల వివరాలు ఇంతవరకు అప్పగించలేదన్నారు. వీటిపై న్యాయ పోరాటం చేస్తామని ఆమె తెలిపారు.

పౌష్టికాహారం పంపిణీ



గొట్టా గ్రామంలో పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

హిరమండలం: మండలంలోని నాలుగు అంగన్‌వాడీ సెక్టార్ల పరిధిలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకంలో భాగంగా లబ్ధిదారులకు పౌష్టి కాహారం, గుడ్లను ఆయా కేంద్రాల కార్యకర్తలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఈశ్వరి, సుధావాణి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సంపూర్ణ పోషణ ప్లస్ పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు మంచి పోషకాలు అందుతాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలపై అవగాహన కల్పించారు.

విద్యుత్ సబ్ స్టేషన్ల అభివృద్ధికి నిధుల మంజూరు

నరసన్నపేట: పోలాకి మండలంలో కరెంట్ కష్టాలకు చెక్ పెడుతూ మరింత నాణ్యమైన విద్యుత్ అందించేందుకు మబగాం, పిన్నింటిపేట విద్యుత్ సబ్ స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్లు పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య తెలిపారు. ఈ మేరకు మబగాం విద్యుత్ సబ్ స్టేషన్‌కు రూ.1.23 కోట్లు, పిన్నింటిపేటకు రూ.1.13 కోట్లు ఈపీడీసీఎల్ మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో రెండు సబ్‌స్టేషన్లలోనూ అభివృద్ధి పనులు చేపట్టి వేసవి నాటికి కరెంట్ కష్టాలు తీర్చనున్నట్లు తెలిపారు. ఈ నిధులతో మబగాం, పిన్నింటిపేటల్లో కొత్తగా 5 ఎంఈఏ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు కానున్నాయన్నారు. ప్రస్తుతం ఒక్కో 5 ఎంఈఏ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో లోడ్ ఎక్కువ అయితే సబ్ స్టేషన్‌లో విద్యుత్ ట్రిప్ అయి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, కొత్తగా రెండో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అయితే ఈ సమస్య ఉండదన్నారు.

అనాథలకు అండగా ప్రేమ సాయి వృద్ధాశ్రమం

హిరమండలం: మండల కేంద్రంలోని పెద్దకోరాడలో ఉన్న ప్రేమ సాయి వృద్ధాశ్రమంలో ఆశ్రమవాసిగా చేరేందుకు నిరాధారణకు గురైన వృద్ధులను నిబంధనల మేరకు ఎనిమిది మంది వరకు చేర్చుకునేందుకు అవకాశం ఉంది. ఈ మేరకు ఆశ్రమ కమిటీ అధ్యక్షుడు అందవరపు అబ్బాయి శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం ఆశ్రమంలో 13 మంది వృద్ధులు ఉన్నారన్నారు. పూర్తి వివరాల కోసం ఆశ్రమ కో ఆర్డినేటర్ ఎస్.సాయిబాబాను సంప్రదించాలన్నారు.

21 మద్యం సీసాల స్వాధీనం

కొత్తూరు: మండలంలోని బలద రోడ్డు, ఎస్ఎస్ కాలనీల వద్ద స్థానిక ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్ తన సిబ్బందితో శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. బలద రోడ్డు వద్ద ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా హద్దుబంగి గ్రామానికి చెందిన కె.సింహాచలం 13 మద్యం సీసాలు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. ఎస్ఎస్ కాలనీ వద్ద నిర్వహించిన తనిఖీల్లో కొత్తూరుకు చెందిన ఎస్.తిరుపతిరావు 8 మద్యం సీసాలు తరలిస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. ఇద్దరి వద్ద మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



పాతపట్నం: మాజీ సైనికుల కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మాజీ సైనికులు



సారవకోట: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న అధికారులు



ఆమదాలవలస: మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్



కొత్తూరు: కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి ఎస్.మణి



పాతపట్నం: కోర్టు ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి రోషిణి



పాతపట్నం: రవీంద్ర భారతి పాఠశాలలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన



నరసన్నపేట: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థులకు అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పి.లత



పోలాకి: దీర్ఘాశి ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఘనంగా గణతంత్ర వేడుకలు



నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ నాయకులు

గణతంత్ర వేడుకలు శుక్రవారం ఊరూవాడా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. చిన్నారులు దేశ నాయకుల వేషధారణలో అలరించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలతో బాలబాలికలు ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ఆమదాలవలస రూరల్: మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ వాసుదేవరావు



ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస విద్యుత్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు



హిరమండలం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మురళీమోహన్



కొత్తూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ చక్రవర్తి



నరసన్నపేట: ఎస్ఈబీ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ బి.ప్రసాదరావు, ఎస్ఐ సింహాచలం



కొత్తూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న హెచ్ఎం గోవిందరావు



మెళియాపుట్టి: ఎంపీడీఓ కార్యాలయ వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సరుబుజ్జిలి: పురుషోత్తపురం హైస్కూల్‌లో రిపబ్లిక్ వేడుకలు



బూర్జ: మండల పరిషత్ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



పొందూరు: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న



సారవకోట: మహాత్మాగాంధీ స్మారక శాఖ గ్రంథాలయ ఆవరణలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న లైబ్రేరియన్ సాయమ్మ



పాతపట్నం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ రవిచంద్ర



ఎల్.ఎన్.పేట: ఎంపీడీఓ కార్యాలయం వద్ద త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నరసన్నపేట: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సింహాచలం



ఆమదాలవలస: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ప్రిన్సిపాల్ స్వామి, అధ్యాపకులు

డ్వాక్రా మహిళలకు.. ఆసరా



మహిళా సంఘం సభ్యులు

- మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- వైఎస్సార్ ఆసరా డబ్బులతో చిరు వ్యాపారాలు



సరుబుజ్జిలి: మహిళా సంక్షేమమే ప్రధాన అజెండాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారు. మహిళలు అన్నిరంగాల్లో ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టారు. మహిళలు మరింత అభివృద్ధి పథంలో పయనించేందుకు పొదుపు సంఘాలకు ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేశారు.

అభివృద్ధి పథంలో..

ప్రభుత్వం అందిస్తున్న ఆసరా నిధులతో మహిళలు చిరు వ్యాపారాలు, పరిశ్రమలు ఏర్పాటు చేసి జీవనాన్ని సాగిస్తున్నారు. బట్టల దుకాణాలు, అగరబత్తి కుటీర పరిశ్రమలు, పచ్చడి తయారీ, పాల అమ్మకాలు యూనిట్లు ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతమవుతున్నారు.

ఆమదాలవలస నియోజకవర్గంలో ఆసరా వివరాలు

మండలం	పొదుపు మహిళలు	నాలుగేళ్లలో పొందిన లబ్ధి
ఆమదాలవలస రూరల్	9,354	రూ.26.72 కోట్లు
ఆమదాలవలస అర్బన్	6,295	రూ.17.96 కోట్లు
పొందూరు	15,121	రూ.37.81 కోట్లు
బూర్జ	9,386	రూ.23.81 కోట్లు
సరుబుజ్జిలి	6,444	రూ.17.28 కోట్లు



ఈ ఫొటోలో ఉన్న ఈమె పేరు పైడి పుష్ప. ఆదాలవలస మండలంలోని వంజంగిపేట గ్రామం. శ్రీరూన్సీలక్ష్మీబాయ్ స్వయం శక్తి సంఘం. ఆసరా కింద వచ్చిన డబ్బులతో పాలవ్యాపారం నిర్వహిస్తున్నారు. గతంలో డ్వాక్రా రుణాలు సక్రమంగా మాఫీ జరగక పోవడంతో అప్పులు అధికంగా పెరిగిపోయాయి. చాలా మహిళా గ్రూపులు డిఫాల్టర్లుగా మారాయి. ఎటువంటి ప్రయోజనం పొందలేకపోయారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణ మాఫీచేసి ఆర్థికంగా ఆదుకుని సంఘంలో పరువుగా నిలబెట్టారని ధనలక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు.

నా కుటుంబం బాగుపడింది



ఆసరా ద్వారా అందిన రూ.36 వేలు, పొదుపు ద్వారా తీసుకున్న రూ.40 వేలతో టైలరింగ్ యూనిట్ పెట్టాను. ప్రస్తుతం అనేక రకాల డ్రస్ మెటీరియల్ కూడా మార్కెట్‌లోకి తీసుకెళ్లి విక్రయిస్తున్నాను. వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. పది మంది మహిళలకు నేను పెట్టిన యూనిట్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాను. గతంలో డ్వాక్రా ద్వారా తీసుకున్న రుణాలు తీర్చలేక అవస్థలుపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. జగనన్న వచ్చిన తరువాత మాలాంటివారి కష్టాలు తీర్చారు.

– వాకముల్ల సునీత, దూసిపేట, ఆమదాలవలస మండలం

క్రీడలకు అధిక ప్రాధాన్యం



క్రీడా కోర్టుల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ పథకంలో భాగంగా నిర్మాణం కానున్న క్రీడా కోర్టుల పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ పేరిట పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించి, ఆసక్తి ఉన్న విద్యార్థులను వెలికితీసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆడుదాం–ఆంధ్రా పోటీలు ప్రస్తుతం నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. మైదానాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. హెచ్ఎం వెంకటరావు, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, సర్పంచ్ బూరల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.